త్రిష అంటేనే విజయం!

- పేరుకు తగ్గట్టే ఆటలో రాణింపు
- అండర్ -19 మహిళా క్రికెట్ వరల్డ్ కప్ పోటీల్లో రాణిస్తున్న గొంగడి త్రిషకు మంత్రి పొంగులేటి అభినందన
- ప్రపంచం గర్వించస్థాయికి ఎదగాలని ఆకాంక్ష

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
బుధవారం 29
జనవరి 2025

మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా మహిళా మార్ట్ ఏర్పాటు ఉండాలి

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
-మహిళా మార్ట్ ప్రత్యేకత చాటే విధంగా ఏర్పాట్లు చేయాలి
-సీక్వెల్ రోడ్డులోని మహిళా మార్ట్ ఏర్పాటు చేయు భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

3

ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా
TUCI
ఖమ్మం ఏరియా కమిటీ

మాదారం స్టీల్ ప్లాంట్

కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

సింగరేణి మండల పరిధిలోని మాదారంలో గల స్టీల్ ప్లాంట్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని టియు సి ఐ (ఖజజ×) జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య డిమాండ్ చేశారు. మంగళవారం కారేపల్లి లో ధరావత్ సక్రు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రామయ్య మాట్లాడుతూ ఒకప్పుడు మాదారం స్టీల్ ప్లాంట్ వందలాది మందికి ఉపాధి చూపిన స్టీల్ ప్లాంట్ మోడీ ప్రభుత్వ విధానాల వల్ల స్టీల్ ప్లాంట్ లో పనిచేస్తున్న సంఘటిత, ఆసంఘటిత రంగ కార్మికులకు ఇబ్బందులు పడుతున్నారని వారు ఆరోపించారు,

లాభదాయక ఆయిల్ పామ్

పంటను రైతులు సాగు చేయాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామంలో ఆయిల్ పామ్ పంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం జిల్లాలో లాభదాయక ఆయిల్ పామ్ పంటను అధిక సంఖ్యలో రైతులు సాగు చేయాలని, ఆ దిశగా జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామంలో ఆలస్యం రామారావు పండిస్తున్న ఆయిల్ పామ్ పంటలను పరిశీలించారు. ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తున్న రైతులతో కలెక్టర్ ముచ్చటించారు.

పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలి

సిద్దిపేట : జిల్లాలో పదవ తరగతి పరీక్షలలో 100% ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళిక బద్ధంగా విద్యార్థులను సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు మంగళవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో మార్చి 21 నుండి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలకు విద్యార్థులకు సిద్ధం చేయడం కోసం జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల, ప్రధానోపాధ్యాయులు,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ లు, కేజీబీవీల ప్రత్యేక అధికారులతో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల వారిగా పదవ తరగతి పరీక్షలలో పూర్తిస్థాయిలో ఉత్తీర్ణత సాధించడం కోసం ఆయా పాఠశాలలు అనుసరిస్తున్న విధానం గురించి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల మాదిరిగానే జిల్లా పదవ తరగతి పరీక్షలో ఈ సంవత్సరం కూడా పై భాగంలో నిలిచేలా ప్రణాళిక బద్ధంగా పదవ తరగతి విద్యార్థుల ప్రత్యేకంగా చదివించాలని అన్నారు. 10వ తరగతి పరీక్షల నిర్వహణకు ఇంకా నెలన్నర సమయం మాత్రమే ఉన్నందున ప్రతి ఒక్క విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపి విద్యార్థుల వెనుకబడి ఉన్న సబ్జెక్టులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదివించి 100% ఉత్తీర్ణత తీసుకురావాలని అన్నారు. జనవరి మొదటి వారం వరకే సిలబస్ పూర్తి అయినందున ప్రతిరోజు ఉదయం మరియు సాయంత్రం పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక సమయం కేటాయించి చదువులో వెనుకబడి ఉన్న విద్యార్థులను ఒక ఉపాధ్యాయుడు దత్తత తీసుకొని చదివించాలని అన్నారు. అదనపు సమయాల్లో చదివిస్తున్నందున విద్యార్థులకు స్నాక్స్ కొరకు 25 లక్షల రూపాయలు అందిస్తానని వాటిని ఉపయోగించి విద్యార్థులకు స్నాక్స్ అందించాలని అన్నారు. అన్ని సబ్జెక్టులలో ప్రాక్టీస్ టెస్టులు నిర్వహించాలని విద్యార్థుల వారీగా టెస్టుల వారీగా అసైన్మెంట్ షీట్ అన్ని పాఠశాలలో ఉండాలని అన్నారు. అలాగే పిల్లల అభ్యసన స్థాయి విషయాన్ని పేరెంట్స్ కు తెలియజేసి పిల్లలు బాగా చదివేల వారిని కూడా ఇన్వాల్వ్ చేయాలని అన్నారు. అనాథలు మరియు నిరుపేద విద్యార్థుల పై వారి వ్యక్తిగత సమస్యలు ప్రభావం చూపకుండా వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. అవసరమైతే ఇతర శాఖల సహకారం కూడా అందిస్తామని తెలిపారు. ఈ నెలన్నర రోజులు విద్యార్థులు ఆబ్సెంట్ కాకుండా చూడాలన్నారు. విద్యార్థులు స్వేచ్ఛ చదివే అవకాశం ఇవ్వాలని, వారికి పెట్టే ఆహారం కూడా పూర్తిస్థాయిలో తినేలా చూడాలని అన్నారు. విద్యార్థి జీవితంలో కీలకమైన ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధిస్తే భవిష్యత్తులో ఎప్పటికీ మిమ్మల్ని విద్యార్థులు గుర్తుంచుకుంటారని ఉపాధ్యాయుల కు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాల ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ స్కూల్స్, గురుకుల పాఠశాలు , కేజీబీవీ లలో 10815 మంది విద్యార్థులు పదవ తరగతి చదువుతున్నారని వారందరూ పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక కార్యాచరణ ద్వారా పరీక్షకు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. అలాగే జిల్లాలో ప్రైవేట్ స్కూళ్లలో 3309 మంది విద్యార్థులు 10 వ తరగతి చదువుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉమ్మడి పరీక్ష సెక్రటరీ షౌకత్ అలీ, ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మయ్య, విద్యాశాఖ సెక్టోరల్ అధికారి రామస్వామి, మండల విద్యాశాఖ అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలుగు రాష్ట్రాల్లో ప్రమాదాలు

హైదరాబాద్/విజయవాడ : తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర విషాదాలు చోటు చేసుకున్నాయి. ఏపీలోని నంద్యాల జిల్లాలో ఓ ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలి ఇద్దరు మృతి చెందగా 9 మందికి గాయాలయ్యాయి. తెలంగాణలో వేర్వేరు చోట్ల జరిగిన రోడ్డు ప్రమాదాలు నలుగురు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నంద్యాల (పరిధి చాపిరేవులలోని ఓ ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా.. 9 మందికి గాయాలయ్యాయి. చాపిరేవులకు చెందిన వెంకటమ్మ (70) ఇంటికి బేతంచర్ల మండలం పెండేకల్లు గ్రామానికి చెందిన సుబ్బమ్మ, రాముడు అనే బంధువులు సోమవారం రాత్రి వచ్చారు. వీరికి రాత్రి భోజనాలు వండిపెట్టి పొరపాటున గ్యాస్ ఆఫ్ చేయకుండా నిద్రపోయారు. ఈ క్రమంలో గ్యాస్ కొద్దికొద్దిగా లీకైంది. మంగళవారం తెల్లవారు జామున నిద్రలేచిన వెంకటమ్మ.. గ్యాస్ లీకైన విషయం గమనించకుండా వంటగదిలో లైట్ వేసింది. దీంతో సిలిండర్ పేలి మంటలు వ్యాపించా యి. పేలుడు ధాటికి మిద్దె పైకప్పు కొంతభాగం కూలిపోయింది. ఈ ప్రమాదంలో వెంకటమ్మతో పాటు దినేశ్ అనే పదేళ్ల బాలుడు ప్రాణాలు కోల్పోయాడు. బంధువులు సుబ్బమ్మ, రాయుడుతో పాటు మరికొంతమందికి గాయాలయ్యాయి. స్థానికులు బాధితులను ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంపై విచారణ చేస్తున్నారు.

మితిమీరిన వేగంతో..

అటు, తెలంగాణలోని వేర్వేరు చోట్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. హైదరాబాద్ రాజేంద్రనగర్ మండలం శివరాంపల్లి వద్ద రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఆరాంఘర్ ఫ్లైఓవర్‌పై ఓ బైక్ డివైడర్‌ను ఢీకొట్టింది. శివరాంపల్లి సమీపంలోకి రాగానే బైక్ ఎలక్ట్రికల్ పోల్‌ను ఢీకొట్టి డివైడర్ వైపు దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. యువకులు బహదూర్ పురా నుంచి ఆరాంఘర్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మితిమీరిన వేగం, ట్రిపుల్ రైడింగే ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. మణికొండలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో పదేళ్ల చిన్నారి ప్రాణాలు కోల్పోయింది. తండ్రి స్కూటీపై కూతురిని స్కూల్‌కు డ్రాప్ చేయడానికి వెళ్తుండగా.. యాక్టివాను లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో లారీ కింద పడి కూతురు అక్కడికక్కడే మృతి చెందాడు. తండ్రికి స్వల్ప గాయాలు కాగా.. స్థానికులు ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లారీ కింద పడి..

అటు, ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండల కేంద్రంలో ఓ యువకుడు బైక్‌పై వెళ్తుండగా లారీ ఢీకొని ప్రాణాలు కోల్పోయాడు. మహారాష్ట్రలోని వర్ణికి చెందిన యువకుడు బైక్‌పై తలమడుగు మండలం సుంకిడి నుంచి సొంత గ్రామానికి వెళ్తుండగా ఎదురుగా వస్తోన్న లారీ ఢీకొని ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందచేసిన కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్

-8వ డివిజన్, వై యస్ ఆర్ నగర్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఆనారోగ్యంతో బాధపడుతూ, చీకత్స పొందిన 8వ డివిజన్ కు చెందిన లబ్ధిదారులు మిరియాల అనూషకు సీఎం సహాయనిధి నుండి మాంజరురైనా చెక్కును స్థానిక డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్, డివిజన్ మహిళ అధ్యక్షురాలు కొత్తపల్లి పుష్ప అందచేశారు.నిరుపేదలు ,ఆర్థికంగా వెనుకబడిన తరగతులకి ప్రభుత్వం అందించే సహాయలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పైలెట్ గ్రామంగా కొత్త తండా ఎంపిక పట్ల కృతజ్ఞతలు

-ధరావత్ వినోద్ నాయక్.

స్వాగతం - సుస్వాగతం
ధారావత్ వినోద్ నాయక్

కారేపల్లి, జనవరి28, ప్రజా జ్యోతి :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన నాలుగు పథకాల అమలు కొరకు పైలట్ గ్రామంగా మండల పరిధిలోని కొత్త తండా గ్రామపంచాయతీ ని ఎంపిక చేయడం పట్ల వైరా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు ధారావత్ వినోద్ నాయక్ ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని కొత్త తండా గ్రామపంచాయతీలో వినోద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు పథకాల అమలులో భాగంగా పైలెట్ ప్రాజెక్టుగా కొత్త తండాను ఎంపిక చేశారు అన్నారు. ఎంపిక చేసిన రైతు భరోసా లబ్ధిదారులకు సంబంధించిన పెట్టుబడి సహాయం జమైనట్లు తెలిపారు. 91 మంది లబ్ధిదారులు నగదును పొందారన్నారు. ఇతర పథకాలకు సంబంధించిన లబ్ధిదారులకు సైతం ప్రభుత్వ ఇచ్చిన హామీ నెరవేర్చిందని పేర్కొన్నారు.

షేక్ షఫీని పరామర్శించిన రాందాస్ నాయక్

కారేపల్లి, జనవరి 28, ప్రజా జ్యోతి:

సింగరేణి మండలంకేంద్రం కారేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ మైనారిటీ నాయకులు షేక్ షఫీ గుండె సమస్యతో హైదరాబాదులోని కేర్ హాస్పిటల్ లో ఓపెన్ హార్ట్ బైపాస్ సర్జరీ చికిత్స చేయించుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మంగళవారం స్థానిక కాంగ్రెస్ నాయకుల తో కలిసి హైదరాబాదు హాస్పటల్లో షఫీ, ఆయన కుటుంబాన్ని పరామర్శించి వారి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పి కొంత ఆర్థిక సహాయం చేసి వారికి వారి కుటుంబానికి అండగా ఉంటాననీ, అలగానే ప్రభుత్వపరంగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమములో మేదరి టోనీ, మైనార్టీ నాయకులు తాజుద్దీన్, ఎండి హనీఫ్, మజీద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా మహిళా మార్ట్ ఏర్పాటు ఉండాలి

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

-మహిళా మార్ట్ ప్రత్యేకత చాటే విధంగా ఏర్పాట్లు చేయాలి

-సీక్వెల్ రోడ్డులోని మహిళా మార్ట్ ఏర్పాటు చేయు భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా మహిళా మార్ట్ ఏర్పాటు ఉండాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సీక్వెల్ రోడ్డులో మహిళా మార్ట్ ఏర్పాటు చేయు భవనాన్ని పరిశీలించి, చేయవలసిన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాల సమన్వయంతో గ్రామీణ మహిళా ఉత్పత్తులు అమ్మేందుకు వీలుగా మహిళా మార్ట్ ను ఖమ్మంలో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లా బ్రాండింగ్ వచ్చేలా లోగో, స్టిక్కరింగ్ డిజైన్ తయారు చేయాలని, మహిళా మార్ట్ ప్రత్యేకత తెలిసే విధంగా భవనానికి పెయింటింగ్స్ వేయించాలని, అమ్మే ఉత్పత్తుల వివరాలు, తయారి విధానం, అమ్మే మహిళ స్టోరీనీ డాక్యుమెంట్ చేస్తూ ఫ్లెక్సీ రూపంలో ప్రొడక్ట్ ప్రక్కన ప్రదర్శించే విధంగా చూడాలన్నారు. ప్రైవేట్ షాపింగ్ మాల్స్ లో అనుసరిస్తున్న మోడల్ లను పరిశీలించి మహిళ మార్ట్ ప్రత్యేకతగా ఉండేలా మార్ట్ లోపల ఫర్నిచర్, ఇతర ఏర్పాట్లు ఉండాలని అన్నారు. ఖమ్మం జిల్లాలోని స్వశక్తి మహిళా సంఘాల ద్వారా తయారు చేయబడే వస్తువులకు మంచి మార్కెటింగ్ మన మహిళా మార్ట్ ద్వారా అందించి అధిక ఆదాయం సంపాదించాలని అన్నారు. ఫిబ్రవరి 3వ వారంలోగా మహిళా మార్ట్ గ్రౌండ్ అయ్యే విధంగా మన కార్యాచరణ ఉండాలని కలెక్టర్ తెలిపారు. మహిళా మార్ట్ గ్రౌండ్ అయిన తరువాత మహిళా సంఘాలు వ్యాపార దృక్పథంతో లాభాలు వచ్చే విధంగా నడపాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా లాభదాయకంగా నడిచే యూనిట్లపై ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళా మార్ట్ మహిళా సంఘాల ద్వారా తయారు చేసే పదార్థాలకు బ్రాండింగ్ కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి వస్తువుపై మేడ్ ఇన్ ఖమ్మం స్టిక్కరింగ్ ఉండాలని, పదార్ధాల బ్రాండింగ్ పెంచేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, ఇంచార్జ ఎస్సీ కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, డిపిఎం దర్గయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మాదారం స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- టి యు సి ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రామయ్య డిమాండ్.

ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా
TUCI
ఖమ్మం ఏరియా కమిటీ

కారేపల్లి, జనవరి 28, ప్రజా జ్యోతి:

సింగరేణి మండల పరిధిలోని మాదారంలో గల స్టీల్ ప్లాంట్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని టియు సి ఐ (TUCI) జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య డిమాండ్ చేశారు. మంగళవారం కారేపల్లి లో ధరావత్ సక్రు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రామయ్య మాట్లాడుతూ ఒకప్పుడు మాదారం స్టీల్ ప్లాంట్ వందలాది మందికి ఉపాధి చూపిన స్టీల్ ప్లాంట్ మోడీ ప్రభుత్వ విధానాల వల్ల స్టీల్ ప్లాంట్ లో పనిచేస్తున్న సంఘటిత, ఆసంఘటిత రంగ కార్మికులకు ఇబ్బందులు పడుతున్నారని వారు ఆరోపించారు, కళకళలాడిన స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటుపరం చేయడానికి కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని అదానికి, అంబానిల కి అప్పజెప్పడం కోసం నష్టాల పేరున దివాలా తీయించే విధానం మోడీ ప్రభుత్వం యొక్క దుర్మార్గమైన విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడాలని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఇంతవరకు కార్మిక మంత్రి లేకపోవడం శోచనీయమని వారన్నారు. వెంటనే రాష్ట్ర కార్మిక మంత్రిని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ మండల కేంద్రంలో పనిచేస్తున్న హమాలీ మోటారు భవన నిర్మాణం గ్రామపంచాయతీ కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా వారి వేతనాలు పెంచాలని చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. దేశ ఉత్పత్తి రంగంలో కీలకంగా మారిన కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు లేక శ్రమదోపిడికి గురవుతున్నారని వారు ఆరోపించారు, కావున రాబోయే కాలంలో వారి సమస్యల పరిష్కారానికి మండల కేంద్రంలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(TUCI) కార్మిక సంఘం పెద్ద ఎత్తున కార్మికులను సమీకరించి వారి హక్కుల కోసం పోరాడుతామని ఈ పోరాటాలలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు కోరారు.ఈ సమావేశంలో టి యు సి ఐ నాయకులు ఎస్కే పాషా, బాదావత్ వీరు, నరాటి వెంకటేశ్వర్లు, జోగా నాగేశ్వరరావు, సంపత్, రవి, ఏ ఐ కేయూఎస్ డివిజన్ అధ్యక్షులు తేజ, ప్రసాదు,తదితరులు పాల్గొన్నారు.

మండలంలో జరుగుతున్న మైనింగ్ అక్రమాల పైన ఏడికి ఫిర్యాదు

– బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

రఘునాథపాలెం మండలంలో జరుగుతున్న అక్రమ మైనింగ్ పై మైనింగ్ శాఖ ఏడి సాయినాథ్ కి భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ఫిర్యాదు చేయడం జరిగింది, ఈ సందర్భంగా గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ గతంలో కూడా రఘునాథపాలెం మండల కేంద్రంలో అక్రమంగా మైనింగ్ నిర్వహించి రాజకీయ పార్టీలు విచ్చలవిడిగా ఎన్నికలలో కోట్ల రూపాయలు ఖర్చు చేసిన విషయం ఖమ్మం జిల్లా ప్రజలకు తెలిసిందేనని, ఈ విధంగా అక్రమంగా కొందరు మైనింగ్ నిర్వహించటం వలన గుట్టలు సహజసిద్ధమైన ప్రకృతి వన్యప్రాణులు సర్వనాశనమైపోతున్నాయని దీనిపై చర్య తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం నుండి %ఎ+% ఇన్ఫ్రా అనే కంపెనీకి మాత్రమే పర్మిషన్లు నేషనల్ హైవే కి మట్టి తోలటం కోసం కేటాయించారని కానీ అక్కడ అనేకమంది పదుల సంఖ్యలో మిషన్లు వందల సంఖ్యలో టిప్పర్లను పెట్టి అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్నారని దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా మైనింగ్ ఏడి సాయినాథ్ మాట్లాడుతూ ఈ విషయం తన దృష్టికి వచ్చిందని కొంత సిబ్బంది కొరత వల్ల నిరంతరం పర్యవేక్షణ చేయటం కొంత ఇబ్బంది

జరుగుతుందని అక్కడ కేవలం హెచ్ జి అనే కంపెనీకి మాత్రమే పర్మిషన్లు ఇవ్వడం జరిగిందని చట్ట వ్యతిరేకంగా ఎవరైనా అక్రమ మైనింగ్ చేసినట్లయితే సర్వే నిర్వహించి హద్దులలో కాకుండా వేరే చోట అక్రమంగా మట్టి తరలించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని బిజెపి నాయకులకు తెలియపరిచారు,ఠఈ కార్యక్రమంలో ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, రఘునాథపాలెం బిజెపి మండల అధ్యక్షులు గుత్త వంశీ, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు అనంత ఉపేందర్ గౌడ్, గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు కృష్ణ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు

బాధ్యతతో డ్రైవింగ్ చేస్తే ప్రమాదాలు తగ్గుతాయి ఏఎంవిఐ దినేష్

-నైపుణ్యం గల డ్రైవర్లను నియమించాలి.

సత్తుపల్లి జనవరి28 ప్రజా జ్యోతి.

బాధ్యతతో డ్రైవింగ్ చేస్తే రోడ్డు ప్రమాదాలు అరికట్టవచ్చని సహాయ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ దినేష్ అన్నారు. మంగళవారం రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా శ్రీవాణి కళాశాలలో ప్రిన్సిపల్ పాలా ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రోడ్డు భద్రత అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాలు తగ్గుముఖం పడతాయని, నైపుణ్యం గల వారిని విద్యాసంస్థల బస్సు డ్రైవర్లుగా నియమించాలని,రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి 1 నుంచి 31 వరకు రవాణా శాఖ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాలు జరుగుతున్నాయి. రోడ్డు ప్రమాదాలు నివారణ లక్ష్యంగా ఈ మాస ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన వారు మాత్రమే లైసెన్స్ తీసుకొని వాహనాలు నడపాలని సూచించారు. విద్యార్థులు రోడ్డు సిగ్నల్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ద్విచక్ర వాహనం నడిపేవారు హెల్మెట్, కారు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. రోడ్డు భద్రత ఆనందాన్నిస్తుంది. అతివేగంతో, అజాగ్రత్తగా వాహనం నడిపితే అదే ఆఖరి ప్రయాణం అవుతుందన్నారు. వాహనం జాగ్రత్తగా నడిపితే జీవితం జాయి ఫుల్ గా ఉంటుందన్నారు. ప్రయాణం వలన మిగలాల్సింది బాధ కాదు ఆనందం అన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తూ , తరచుగా ప్రమాదాలకు కారుకులయ్యే వారి లైసెన్స్ రద్దు చేస్తామన్నారు. వాహనం నడిపేటప్పుడు తమ జాగ్రత్తతో పాటు ఎదుటివారి అజాగ్రత్తను కూడా అంచనా వేయాలని సూచించారు. రోడ్డుపై వచ్చే, పోయే వాహనాలను సరిగా గమనించకపోవడం,వాహనాలు కండిషన్ లో లేకపోవడం, సెల్ ఫోన్ లో మాట్లాడుతూ, పరధ్యాసలో అతివేగంగా, అజాగ్రత్తగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలకుగురవుతున్నారని,ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులచే రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ రోడ్డు భద్రత విషయంలో బాధ్యతగల పౌరునిగా ట్రాఫిక్ పోలీసులకు, మోటర్ వెహికల్ అధికారులకు సహకరిస్తానని, ప్రమాదాలకు పాల్పడకుండా వాహనాలు నడుపుతానని, మితిమీరిన వేగంతో, అవగాహన రాహిత్యంతో, అతివేగంగా, జాగ్రత్తగా వాహనం నడపనని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలోఅధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సిఐ డి మధు ను సన్మానించిన మధిర సేవా సమితి సభ్యులు

-సిఐ మధు సేవలను కొనియాడిన మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాద రావు

మధిర ఆర్సి ప్రజా జ్యోతి

మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ డి మధు ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ చేతుల మీదుగా గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ సిఐగా ప్రశంసా పత్రం అందుకున్న సందర్భంగా ఘనంగా సన్మానించిన మధిర సేవా సమితి సభ్యులు. ఈ సందర్భంగా సేవాసమితి సభ్యులు పలువురు మాట్లాడుతూ....యువత గంజాయి, మత్తుమందులకు, రాష్ డ్రైవింగ్, లకు పాల్పడకుండా తల్లిదండ్రులకు తగు సూచనలు ఇవ్వాలని కోరారు. దొంగతనాలు, ద్విచక్ర వాహనాలు చోరీపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పల్ల పోతు ప్రసాదరావు, యర్రా లక్ష్మణరావు, వందనపు శ్రీనివాసరావు, వేముల నవీన్ కుమార్, ఎస్కే సైదా, కోన శ్రీనివాసరావు, వెచ్చ వీరభద్రరావు, చల్లా సత్యనారాయణ, దొడ్డ వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

దాతల సహాయ,సహకారాలకు అభినందనీయం

-కళాశాల ప్రిన్సిపల్ విజయ కుమారి.

GOVT. JUNIOR COLLEGE KAREPALLY
Khammam

కారేపల్లి,జనవరి 28,ప్రజా జ్యోతి: సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గేమ్స్ అండ్ స్పోర్ట్స్ కు సంబంధించి విద్యార్థులకు స్వచ్ఛందంగా బహుమతులకు విరాళం అందజేయడం అభినందనీయమని కళాశాల ప్రిన్సిపాల్ విజయ కుమారి అన్నారు. కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం జరిగిన వార్షికోత్సవ వేడుకల్లో విద్యార్థులకు అందజేసిన బహుమతులకు సురేష్ బాబ్ దంపతులు విరాళం ఇవ్వగా,ఉషా పోటీలో రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి పొందిన జయవంత్ కు స్థానిక డాక్టర్ రాఘవులు 5 వేల రూ. బహుమానంగా అందజేశారన్నారు. విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేసి వారిని మరింత ఉత్తేజపరిచిన దాతలకు కళాశాల బృందం అభినందనలు తెలుపుతూ వారిని ఘనంగా సత్కరించారు.

మద్యం అక్రమ రవాణా దారులపై కేసు నమోదు

-ఎస్సై ఎన్, రాజారాం.

కారేపల్లి, జనవరి 28, ప్రజా జ్యోతి:

సింగరేణి మండల పరిధిలోని ఎర్రబోడు గ్రామ సమీపంలో అక్రమంగా మద్యాన్ని సరఫరా చేస్తున్నటువంటి పాయం సురేష TSO4UD0559 నెంబర్ గల ఆటోను అదుపులోకి తీసుకొని అందులో ఉన్న మద్యం మొత్తం 175.32 లీటర్లు (వివిధ బ్రాండ్ కి చెందినవి) దీని విలువ 1,92,850 మరియు బీర్లు 59.8 లీటర్లు వీటి విలువ 14,950 రూపాయలు మొత్తం 207802/- రూపాయలు. తగు చర్య నిమిత్తము స్టేషన్ కు తీసుకువచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కారేపల్లి ఎస్సై ఎన్ రాజారాం తెలిపారు.

ఆరోగ్య కార్యక్రమాలపై కళాజాత

సత్తుపల్లి జనవరి28 ప్రజా జ్యోతి.

ఖమ్మం జిల్లా కలెక్టర్, డి ఎం హెచ్ ఓ ఆదేశాల మేరకు వైద్యంపై గంగారం పిహెచ్సి పరిధిలోని డాక్టర్ అవినాష్ ఆధ్వర్యంలో రామ గోవిందపురం,కిస్టాపురం గ్రామాలలో పోలూరి రాము బృందం చే మంగళవారం వైద్యంపై కళాజాత కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలు, పౌష్టికాహారం,పరీక్షలు, టీకాలు, యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం వలన గ్రామాల్లోని ప్రజలు జాగ్రత్తగా వహిస్తారని సీజనల్ వ్యాధులు ప్రజలకుండా, ఎలా జాగ్రత్తలు తీసుకోవాలో కళ్ళకు కట్టినట్లుగా చూపించారు. ఈ కార్యక్రమంలో గంగార సిబ్బంది వేణుగోపాల్, వెంకటేశ్వరరావు,ఆశాలు పాల్గొన్నారు.

చిన్నారులను ఆశీర్వదించిన మట్టా

ONE
Medhansh Karthikeya

సత్తుపల్లి జనవరి28 ప్రజా జ్యోతి.

పట్టణం లోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లోమట్టా యువసేన సభ్యులు పైయిళ్ళ సాయి శ్రీనివాస్ వారి కుమారుడు మణి గోపాలకృష్ణ,గౌతమి గార్ల కుమారుడుని మొదటి పుట్టినరోజు వేడుకలో మేదాన్ష్ కార్తికేయను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ చిన్నారులను ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుల్ల నరసింహారావు,దొడ్డా శ్రీనివాసరావు,భీమిరెడ్డి సుబ్బారెడ్డి,అర్వాపల్లి సందీప్ గౌడ్,మట్టా చెన్నారావు,నరేంద్ర రెడ్డి,తమ్మిశెట్టి గణేష్,సారధి రెడ్డి,ఎండి ఫక్రుద్దీన్,పల్లె రామకృష్ణ, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

త్రిష అంటేనే విజయం..!

-పేరుకు తగ్గట్టే ఆటలో రాణింపు

-అండర్ -19 మహిళా క్రికెట్ వరల్డ్ కప్ పోటీల్లో రాణిస్తున్న గొంగడి త్రిషకు మంత్రి పొంగులేటి అభినందన

-ప్రపంచం గర్వించస్థాయికి ఎదగాలని ఆకాంక్షలి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

త్రిష అంటేనే అచ్చమైన తెలుగులో విజయమని అర్థమని ఆ పేరుకు తగ్గట్టే అంతర్జాతీయ మహిళా క్రికెట్ పోటీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలానికి చెందిన గొంగడి త్రిష రాణిస్తోందని తెలంగాణ రెవెన్యూ,గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. మలేషియాలో జరుగుతున్న అండర్-19 మహిళా క్రికెట్ వరల్డ్ కప్ పోటీలకు ఎంపికై తొలి మ్యాచ్ లోనే అద్భుతమైన ప్రదర్శన చేసిందని పేర్కొన్నారు. ఇది తెలంగాణ రాష్ట్రానికే కాకుండా భారతదేశానికి కూడా గర్వకారణమని తెలిపారు. అటు బ్యాటింగ్ ఇటు బౌలింగ్ లోనూ రాణించి ఆల్ రౌండర్ ప్రతిభ కనబరిచిందని కొనియాడారు. ఇంకా అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి భవిష్యత్తులో అంతర్జాతీయ ప్రధాన మహిళా క్రికెట్ జట్టుకు ఎంపిక అవ్వాలని ఆకాంక్షిస్తున్నట్లు ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

50 డివిజన్ సమస్యలపై పరిష్కారానికై మేయర్ కు విన్నపం కార్పొరేటర్ శరత్

-సానుకూలంగా స్పందించిన మేయర్

ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి

KHAMMAM MUNICIPAL CORPORATION
KMC
MAYOR

ఖమ్మం నగర కార్పొరేషన్ పరిధి 50 డివిజన్ లో పలు ప్రాంతంలో పేరుకుపోయిన నీటి,డ్రైనేజ్ , విద్యుత్ సమస్యలపై నగర మేయర్ పూనుకోల్లు నీరజా కు డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ నేతృత్వంలో ఆ ప్రాంత ప్రజలు వినతిపత్రం అందజేశారు. వేసవికాలం సమీపిస్తున్న సమయంలో నీటి ఎద్దడి నీ పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. గత కొంత కాలంగా ప్రాంతంలో పేరుకుపోయిన డ్రైనేజీ మరియు విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన నగర మేయర్ పి.నీరజ సంబంధిత అధికారులతో మాట్లాడి,తక్షణమే నీటి సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారు. వేసవి లో ప్రజలు ఎటువంటి నీటి సమస్య తో బాధపడకుండా తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇచ్చిన ఆదేశాల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఆ ప్రాంత కాంగ్రెస్ నాయకులు బత్తుల తిరుమలరావు,గంట భీమయ్య, హుస్సేన్, మంగీలాల్ తదితరులు ఉన్నారు.

లాభదాయక ఆయిల్ పామ్ పంటను రైతులు సాగు చేయాలి

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

-రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామంలో ఆయిల్ పామ్ పంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం జిల్లాలో లాభదాయక ఆయిల్ పామ్ పంటను అధిక సంఖ్యలో రైతులు సాగు చేయాలని, ఆ దిశగా జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామంలో ఆలస్యం రామారావు పండిస్తున్న ఆయిల్ పామ్ పంటలను పరిశీలించారు. ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తున్న రైతులతో కలెక్టర్ ముచ్చటించారు. గతంలో ఏ పంటలు సాగు చేశారు, ఎంత విస్తీర్ణంలో పంట వేశారు, అంతర్ పంటల సాగు ఎలా ఉంది, ఆయిల్ పామ్ పంట సంవత్సరానికి ఎంత దిగుబడి వస్తుంది, నీటి వనరులు ఎలా ఉన్నాయి వంటి వివిధ అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లిఆయిల్ పామ్ పంట వేసేందుకు ప్రభుత్వం మొక్కల సబ్సిడీ, డ్రిప్ ఇరిగేషన్ సదుపాయ కల్పనకు సబ్సిడీ, మొదటి నాలుగు సంవత్సరాల వరకు అంతర్ పంట పెట్టుబడులకు కొంత సబ్సిడీని ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఆయిల్ పామ్ పంట ద్వారా రైతులు బాగు పడతారని, 4 సంవత్సరాల నుంచి ఆయిల్ పామ్ పంట వల్ల ఆదాయం రావడం ప్రారంభమవుతుందని, 7వ సంవత్సరం నుంచి పూర్తిస్థాయి పంట వస్తుందని, రైతులకు అద్భుతంగా ఆదాయం లభిస్తుందని, పరిసరాలలోని ఇతర రైతులు కూడా ఆయిల్ పామ్ పంట సాగు చేసేలా ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామంలోని చెరువుల వద్ద శిఖం భూములు ఆక్రమణలకు గురయ్యాయని రైతులు ఫిర్యాదు చేయగా, విచారణ చేసి చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు. చెరువుల కబ్జా, ఆక్రమణలపై విచారణ చేసి ఫిబ్రవరి 15 లోపు నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్, మండల తహసిల్దార్, రెవెన్యూ ఇన్స్ పెక్టర్ లను ఆదేశించారు. పామ్ ఆయిల్ పంట కోత యంత్రాలు సబ్సిడీపై అందించేందుకు చర్యలు చేపడతామని అన్నారు. గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ ద్వారా ఆయిల్ పామ్ పంట వెయ్యి ఎకరాలలో క్లస్టర్ ఉంటే రైతులకు లాభం అయ్యే విధంగా లేబర్ సరఫరా చర్యలు చేపడతామని అన్నారు. గ్రామంలో అర ఎకరం వరకు లీజ్ కు ఇస్తామని నెల రోజుల వ్యవధిలో క్లస్టర్ హైరింగ్ సెంటర్ ఏర్పాటు చేసి అత్యాధునిక వ్యవసాయ పరికరాలు రైతులకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. రైతులకు సరఫరా చేసే ప్రతి ఆయిల్ పామ్ మొక్కకు జియో ట్యాగింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రామంలో ఉన్న రెవెన్యూ సమస్యలు వివరాలు తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సాదా బైనామా దరఖాస్తులకు ప్రభుత్వం నుంచి వచ్చే పరిష్కారం మేరకు జిల్లాలో చర్యలు చేపడతామని అన్నారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట ఉద్యానవన శాఖ అధికారి జి నగేష్, రఘునాథపాలెం మండల తహసీల్దార్ విల్సన్, గోద్రెజ్ ఆగ్రో వెట్ లిమిటెడ్ మేనేజర్ ఏ. రామకృష్ణ, టి.ఎస్.ఎం.ఐ.పీ నాగమణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన నాయి బ్రాహ్మణ సంఘం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా సంఘం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుబంధం ఆధ్వర్యంలో. నాడు తెలంగాణ ఉద్యమంలో కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బంది పడ్డ పర్లేదు మా తెలంగాణ మాకు కావాలి అని ప్రతి ఉద్యమంలో పాలుపంచుకున్న నాయి బ్రాహ్మణులు ఎంతో ఆర్థికంగా వెనుకబడ్డ పర్లేదు తెలంగాణ ఉద్యమం ప్రత్యేక తెలంగాణ సాధించుకున్నానికి కృషి చేశారు. కానీ ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం నాయి బ్రాహ్మణులు ఏ మాత్రం పట్టించుకోకుండా ఎంతో వివక్షతకు గురి చేస్తే నేడు కాంగ్రెస్ ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం నాయి బ్రాహ్మణ గుండెలో పెట్టి చూసుకుంటూ తెలంగాణ రాష్ట్రంలో జిల్లా స్థాయి నామినేటెడ్ పదవులు అయినా ఆర్టిఏ డైరెక్టర్ పదవులను ఖమ్మం,పెద్దపల్లి జిల్లాలకు కేటాయించడం చాలా సంతోషకరం అభినందనీయం.అందుకు సంఘీభాగంగా ఈ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపడానికి ఖమ్మం జిల్లా, నగర సేవా సంఘం ఆధ్వర్యంలో నాయి బ్రాహ్మణలు అందరూ ఐక్యమై అభినందనలు తెలపడానికి సుమారు 200 బైక్ లతో ర్యాలీగా విచ్చేసి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయం, వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరావు క్యాంప్ కార్యాలయం రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంప్ కార్యాలయం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ రథసారథి పూవాళ్ల దుర్గాప్రసాద్ ను కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి, మంత్రివర్యుల ఫోటోలకు పాలాభిషేకం చేసి నాయి బ్రాహ్మణ

గుర్తించినందుకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. నాయి బ్రాహ్మణులను ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ గుండెలో పెట్టి చూసుకుంటుందని జిల్లా అధ్యక్షులు పూవాళ్ల దుర్గా ప్రసాద్ హామీ ఇవ్వడం జరిగింది . మిమ్మల్ని అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గజ్జల్లి వెంకన్న ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ శ్రీనివాస్ రావు ,రాష్ట్ర కమిటీ సభ్యులు కుదురుపాక శ్రీహరి, అవదుర్తి మల్లికార్జున్, ఏలూరు రవి, చంద్రగిరి నాగేష్, చిత్తలూరి వీరభద్రం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదారపూ హరినాథ్, దుబ్బాకుల వెంకటప్పయ, నగర అధ్యక్ష కార్యదర్శులు చంద్రమౌళి సింగారపు కృష్ణ, జానీ, దూదిపాల ఉపేందర్ , మార్పాపురి రమేష్ , జంపాల జంపన్న,యావత్ ఖమ్మం జిల్లా నాయి బ్రాహ్మణ సోదరులు పాల్గొని విజయమంతం చేశారు.

భక్త రామదాసు కళాక్షేత్రాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

-సౌండ్, లైటింగ్, సీటింగ్, వాల్ పెయింటింగ్ ఏర్పాటుతో ఆకర్షణీయంగా కళాక్షేత్రం ఆధునీకరణ

-భక్త రామదాసు కళా క్షేత్రాన్ని సందర్శించి ఆధునికీకరణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం నగరంలో సాంస్కృతిక ప్రదర్శనలకు వేదికగా ఉన్న భక్త రామదాసు కళాక్షేత్రాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, నగరంలోని భక్త రామదాసు కళా క్షేత్రాన్ని సందర్శించి కళాక్షేత్రంలో చేపట్టిన ఆధునికీకరణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి కళలకు, కళాకారులకు పుట్టినిల్లు అయిన ఖమ్మం జిల్లాలో ఉన్న భక్త రామదాసు కళా క్షేత్రాన్ని ఆధునీకరించి ఆకర్షణీయంగా తయారు చేయాలన్నారు. భక్త రామదాసు కళా క్షేత్రంలో ఇంటీరియర్ మరింత ఆకర్షణీయంగా తయారుచేయడం, కళాక్షేత్రంలో సైడ్ ఫ్యాన్ లను తొలగించి, ఏసి ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, వెనుక ఉన్న ప్రేక్షకులకు డయాస్ స్పష్టంగా కనిపించేలా సీటింగ్ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. కళాక్షేత్రం సౌండ్ ప్రూఫ్, లోపల ఆడియో వ్యవస్థ పక్కాగా ఉండేలా చూడాలని అన్నారు. కళాక్షేత్రంలో ముందు సీట్లలో కూర్చునే ప్రేక్షకులకు ఇబ్బంది కలగకుండా లైటింగ్ ఏర్పాట్లు ఉండాలని కలెక్టర్ అన్నారు. కళాక్షేత్రంలో చేపట్టిన పనులను సకాలంలో పూర్తి చేయాలని, కళాక్షేత్రం పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ పరిశీలన సందర్భంగా పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, డిఇ మహేష్, అధికారులు, తదితరులు ఉన్నారు.

సంజయ్ అనైతిక వ్యాఖ్యలు మానుకోవాలి

-యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వారాల అజయ్..

తల్లాడ, జనవరి 28 (ప్రజాజ్యోతి న్యూస్):

ఇందిరాగాంధీ, గద్దర్ పై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు అనైతికమని, అటువంటి వాటిని వెంటనే వెనక్కి తీసుకోవాలని తల్లాడ మండల కాంగ్రెస్ యూత్ కమిటీ ఉపాధ్యక్షులు వారాల అజయ్ అన్నారు. సంజయ్ వ్యాఖ్యలను ఖండిస్తూ ఆయన మంగళవారం పత్రిక ప్రకటనను విడుదల చేశారు. దేశ ప్రధానిగా అనేక సంస్కరణలను తీసుకొచ్చిన ఇందిరా గాంధీ పై, ప్రజా యుద్ధ నౌక గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయటం సరైనది కాదన్నారు. మరల పునరావృత్తమైతే పరిణామాలు వేరే తీరుగా ఉంటాయని అజయ్ ఘాటుగా హెచ్చరించారు.

మాంట్ ఫోర్ట్ హైస్కూల్ లో డైమండ్ జూబ్లీ ఉత్సవాలను విజయవంతం చేయండి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం నగరం మాంట్ ఫోర్ట్ హైస్కూల్ లో డైమండ్ జూబ్లీ ఉత్సవాలను 31 జనవరి 2025 న జరుగ తున్న సందర్భంగా మంగళవారం రక్తదాన శిబిరాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కల్పనాబాయి ప్రారంభించారు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు తమ స్కూలుకి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా గొప్ప విషయమని సమాజ సేవకు కృషి చేస్తున్న అందరిని అభినందించారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఆర్.జె.సి కృష్ణ ప్రధాన కార్యదర్శి వంజాకు లక్ష్మీనారాయణ రావు, కోశాధికారి పి రమేష్ బాబు, రిటైర్డ్ డిఎంఓ అయ్యేదేవర రాంబాబు, పసుమర్తి ప్రవీణ్, భవాని ప్రసాద్,బాల శౌరి,ప్రిన్సిపల,బ్రదర్ జాన్ పాల్,అలెగ్జాండర్, టీచర్స్ రాధిక, ఖలీల్, నిఖిల్ తదితరులులి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని మెట్రో హాస్పిటల్, విదుర బ్లడ్ బ్యాంక్ సహకారం అందజేసినందుకు కృతజ్ఞతలు తెలియజేసినారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

కారేపల్లి, జనవరి 28, ప్రజాజ్యోతి:

తెలంగాణ రాష్ట్ర డా,,బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం హైదరాబాదు నందు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డిని మంగళవారం వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైరా నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల గురించి త్వరితగతన మా వైరా నియోజకవర్గానికి కావలసిన మౌలిక వసతులకు, సంక్షేమ పథకాలకు నిధులు కేటాయించాలని, త్వరితగతన నిధులు మంజూరు చేసి ప్రొసీడింగ్స్ ఇవ్వాలని కోరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల నాయకులు మేదర తోనీ, వైరా నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.